శ్రీ

రాఘవశతకము.

దుగ్గిరాల రామదాసుచే

రచియింపబడి

తాళ్లపూడి వాస్తవ్యులు

బ్రll శ్రీ యేలూరిపాటి రామభద్ర చయనులుగారిచే

సవరింపబడినది.

ఏలూరు,

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

[కాపీరైటు.]

1939.

తాళ్లపూడి వాస్తవ్యులు

బ్ర॥శ్రీ యేలూరిపాటి రామభద్ర చయనులుగారిచే

సవరింపబడినది.

ఏలూరు,

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

[కాపీరైటు.]

1939.

రాఘవశతకము.

దుగ్గిరాల రామదాసుచే

రచియింపబడి

శ్రీ

రాఘవశతకము.

కృతిప్రశంస.

కం॥ ఆర్యజన వినుత ఘనగుణ
ధుర్యుఁడు మునిలోకసన్ను ♦ తుండు, వరతపో
వీర్యుఁ డవార్యుఁడు పారా
శర్యుఁడు, గోత్రర్షిగా నె ♦ సంగు ధరిత్రిన్॥

సీ॥ ఆతని గోత్రంబు ♦ లో నారువేల నియోగు
లందున దుగ్గిరా ♦ లాన్వయంబు
నందు శ్రీస్తంబయ్యె ♦ నందున శంభయ్యె
మహాలపురుషుఁడు సం ♦ పూజ్యుఁడయ్యె
నతఁడు సీతారామ ♦ యార్యునిఁగనె నాతఁ
డస్మజ్జనకుఁ బ్రసా ♦ దాఖ్యుఁగాంచె
నతఁడు సీతారామ ♦ యాభిధు రామదా
సునుగాంచెఁ బ్రేమంపు ♦ సూనులుగను

గీ॥ నందు రెండవవాఁడనై ♦ యలరునేను
కరముభక్తి నీశతక ము ♦ ఖంబునందు
సంస్మరించెదఁ దండ్రి బ్రి ♦ సాదరాయ
మంత్రి నుత్తమలోకి స ♦ న్మార్గునిగను॥

చ॥ వరపితృభక్తిగల్గుట వి ♦ వంబున భూమిని కీర్తిఁగన్న, దా
శరధి, కృతిప్రభుండగుట ♦ చాలును మేలొనరింపఁగాఁ గృతీ
శ్వర పితృభక్తిఁజూప నిదె ♦ జ్ఞాపకమైతగ, దండ్రి ముందుగా
స్మరణముజేతు రాఘవ ప్రి ♦ సాదమునందఁ బ్రిసాదరాయనిన్।

గ్రంథకర్త:

కీ. శే. దుగ్గిరాల రామదాసు.

శ్రీ

రాఘవశతకము.

మ॥ శ్రీ [illegible] ♦ [illegible] నాధమా
కవనంబుల్ [illegible] ♦ [illegible] నానామాధురీ
స్తవముల్ [illegible] ♦ [illegible] పద్యరత్నంబులన్
భవనాశ [illegible] ♦ [illegible] రాఘవా॥ 1

మ॥ ఉదయం [illegible] ♦ [illegible] సుప్రభాతం జేయుదుర్
[illegible] ♦ [illegible] నా
[illegible] ♦ [illegible] యుంచెట్టుగా
[illegible] ♦ [illegible] రాఘవా॥ 2

ఉ॥ [illegible] ♦ [illegible] నే
[illegible] ♦ [illegible] బుధా [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] లిచి ♦ యుంతును [illegible] రాఘవా॥ 3

ఉ॥ ఊయెల [illegible] ♦ [illegible] చెప్పఁగా
వ్రాయు [illegible] ♦ [illegible] నంటు, యు
ట్యా యనుచెల్ల [illegible] ♦ [illegible] చరించితో
నీయెడ భక్తిలేక ♦ [illegible] యుచేయ రాఘవా॥ 4

మ॥ కలలోఁగాంచితి [illegible] సుదర్శనము నో ♦ [illegible] రామా కనం
గలయో మాయయొ [illegible] నచటం ♦ గానృంపవే చిత్రమా
తలఁపన్ నిను విచిత్రవృత్తసము [illegible] ♦ త్రిప్రము [illegible]
వలఁపుల్ దీర్పఁగరమ్ము నీపటకు నే ♦ ప్రార్థింతునో రాఘవా॥ 5

మ॥ తెలవారంగను నిద్రమేల్కొనుచు నో ♦ దేదీప్య దివ్యాత్మకా
పలుమార్లన్ నిను బ్రస్తుతించెదను నా ♦ భావంబునన్ శ్రీహరీ
యలుకం జెందుట న్యాయమా నె కృప నీ ♦ వత్యంతముంగాచి, యే
కలుషాత్ముల్ గడు దూరకుండ నీకన ♦ న్గాపాడుమో రాఘవా॥6

చ॥ సకల గుణాభిరామ నిను ♦ సంస్తవ మెంతనిజేతురామ, నా
సకలము నీవెగాన మఱి ♦ సంశయమన్నది లేదురామ ! న
న్నొకలత జెందనీకు నిను ♦ వేడితి జానకిరామ భక్తుఁడన్
సకల మెఱింగి ముక్తినిడి ♦ సాకుము నన్నురక్తి రాఘవా॥ 7

మ॥ జననంబొందినదాది నీజగతి న ♦ జ్ఞానాంధకారంబునం
గనులంగానక యున్నవాఁడ జనకా ♦ గావింపు సుజ్ఞానిగన్
ధనధాన్యంబులఁ గోరనయ్య మఱి నీ ♦ ధ్యానం బదెల్లప్పుడున్
ఘనమంచుం దగఁజేయుచుంటిగద న ♦ న్గాపాడుమో రాఘవా॥ 8

మ॥ అవనింబుట్టెడు జీవకోటికిల నీ ♦ వాధారభూతుండ వీ
భువినిన్ భక్తులు ముక్తినొందఁగను ము ♦ న్నాశింత్రుస్తోత్రాలతో
అవతారంబులదాల్చి చిన్మయుఁడ వీ ♦ వాద్యంత శూన్యుండ వీ
వువినంగూడదె నాదు విన్నపములన్ ♦ బుణ్యాత్మ శ్రీరాఘవా॥9

మ॥ భయమొక్కింతయులేదు భావమున ని ♦ న్బ్రార్థింతు నేవేళ, నీ
దయయున్నంగద దక్కునేదియును నా ♦ దారిద్ర్యమున్బాపు, సం
శయమే నామదిలేదు నిక్కముగ నీ ♦ శాంతస్వభావంబునన్
దయఁజూడం గనఁగోరు భక్తుఁడను నీ ♦ దాసుండనో రాఘవా॥10

ఉ॥ ఎంతగ గట్టుకొన్న మన ♦ సెప్పుడు చింతలఁ గుంగుచుండ, నే
చింతలఁ ద్రోయకయ్య నను ♦ జిక్కులనెట్టకు భక్తరక్షకా
భ్రాంతియొలేదు వేఱొక ప ♦ రాత్పర నీపయి భ్రాంతిదక్క, నే
నెంతయుఁ గోరుచుంటిదయ యేనికఁ ♦ గోర నెద్దె న రాఘవా॥ 11

ఉ॥ జీవ మశాశ్వతంబెగద ♦ జీవముపై నిఁక నాశవట్టెదే
జీవముఁదాల్చు కాయమును ♦ జీకును బొందు నొకప్పు డెప్పుడో
జీవము కాయమున్దలప శ్రీ ♦ హృదయేశ్వర దేవదేవ నఱ
గావఁగరావ సేవకుని గావ ♦ విదేల వరాలరాఘవా॥ 12

చ॥ బలముజనించు నిన్ను మదిఁ ♦ బ్రార్థనఁజేయ మహాబలాఢ్య నీ
బలము నెఱుంగఁజాల నను ♦ బాలనఁజేయుము భక్తలోల యే
కలిమియుఁ గోరజాల యిక ♦ కాలమువ్యర్థముజేయఁజాల న
న్నిల కరుణాలవాల దయ ♦ నేలవిదేల విలాస రాఘవా॥ 13

ఉ॥ రావణరాక్షసారి రణ ♦ రంగగభీర రమామనోహరా
పావన రామనామ సమ ♦ భావనిరూపణ భారమైతినే
దేవ జడుండఁ బుత్రుఁడను ♦ దివ్యసుభవ్య కృపాకరుండవై
రావ బిరానఁబ్రోవ నను ♦ రామ నమస్కృతులివ్వె రాఘవా॥ 14

చ॥ సకల పురాణవేదములు సాక్షి ♦ మహాద్భుత త్వచ్చరిత్రకో
యకలుష మానసుండ మఱి ♦ యార్తులపాలిటి దీనరక్షకా
సకలము నీవెఱుంగుదువు ♦ సారసనేత్ర పురాణపూరుషా
వికలుఁడనో శుభాంగ నను ♦ బ్రేమ గనుంగొనుమయ్య రాఘవా॥ 15

చ॥ సనకసనందనాది ముని ♦ సంస్తుతులందిన శాంతమూర్తిలో
గనలక తండ్రియాజ్ఞగొని ♦ కానలకేగిన రామమూర్తి, నేఁ
గనుగొనలేను దాసుఁడను ♦ కారణమేటికిఁ గానరావు నా
తనివినిదీరునట్లుగను ♦ దర్శనమీయవెనాకు రాఘవా॥ 16

ఉ॥ వట్టిది మట్టిదేహమునఁ ♦ బట్టి భ్రమ ల్దగబెట్టినంతనే
దిట్ట మదెట్టులౌను గనఁ ♦ దీరగభీరునిఁ జెట్టబట్టి యే
పట్టుగ నెట్టుకొన్నమరి ♦ పట్టును దిట్టముగాని యెట్టిటో
గిట్టిడి గుర్తెఱింగి నను ♦ గీర్తనజేయుచునుంటి రాఘవా॥ 17

మ॥ పరమానందము నొందమందలమ భూ ♦ భారంబు నీవార్చుచో
తరమే తత్ప్రజ సంతసంబు దెలుపం ♦ దార్కాణమేలేక, యీ
ధరలోనిల్చె సదాదినేటికిని నీ ♦ ధర్మంపు కీర్తి ప్రభల్
స్థిరమైనెల్లు నఖండకాంతిఁ దలతుర్ ♦ దివ్యంబుగా రాఘవా॥ 18

మ॥ భగవంతుండవు నీవె నాకు మఱి నా ♦ భాగ్యంబదెట్లున్నదో
జగదీశా పరమేశ నాశమిడు నా ♦ శాపాశ బంధంబులన్
మొగమోటం గడుఁజిక్కి కుందఁగనన్ ♦ మోక్షార్హుఁగాఁ జేయుమా
పగయా దాగుడుమూతలింక భరియిం ♦ పంజాలనో రాఘవా॥ 19

మ॥ ఇనవంశంబునఁబుట్టి పోద్రిదిగను, నా ♦ యిక్ష్వాకువంశాగ్రణీ
ఘనమా శంభునికార్ముకంబు సభలోఁ ♦ గారిన్యమేలేక, యు
జ్జనకక్ష్మాపతి సంతసింపఁ బరరా ♦ జశ్రేణి హ్రీఁజెంద మా
జననిన్ సీతను బెండ్లియాడితివి ప్ర ♦ జ్ఞాసాంద్ర శ్రీరాఘవా॥ 20

చ॥ మునుల మహానుమోద మొకి ♦ మూలను విప్రుల వేదవాక్యముల్
విన నొకవంక భేరియును ♦ వింత మృదంగపు నాద్యవాదముం
గన నొకవైపు రాజులును ♦ కాల్బలమాదిగ భృత్యవర్గముల్
దనరఁగఁ బూలమాలికను ♦ దాల్చుచు సీతవరించె రాఘవా॥ 21

మ॥ భువినిన్ గన్నులగప్పుకొందు మఱి నిన్ ♦ బూజింతుఁ బుష్పంబులన్
స్తవముల్ జేయుచు సంస్మరింతు నిను, నీ ♦ సంసారభారంబు, నే
లవమేనిం భరియింపఁజాల నవనిన్ ♦ లావణ్యజాలా సదా
యువలీలం గనుమోయి దీనునిఁ నా ♦ హ్లాదంబునన్ రాఘవా॥ 22

మ॥ సిరులంగోర రవంతయేనియును నీ ♦ సేవారతిన్ మాన నేఁ
దిరుగన్ జాలను దీర్ఘయాత్రమతి నే ♦ దేశంబు నోతండ్రి ని
న్నెఱుఁగం గోరిన నెందులేవు భువిలో ♦ నెందెందు నీవేగదా
పరమాత్మా నను పాపినంచు మదిలో ♦ భావింపకో రాఘవా॥ 23

చ॥ ధనమును గాన్కవెట్టగను ♦ ధన్యుఁడఁగాను, రథంబులీయ ని
ర్ధనుఁడను, రత్నరాసుల ము ♦ దంబుననీయ నకించనుండ వా
హనముల నీయఁజాలఁ గరు ♦ ణాకర శ్రీయమె పూలాయాకులో
సరసఫలంబులో యిడఁగఁ ♦ జాలుదు భక్తిసతంబు రాఘవా॥ 24

చ॥ తపములు చేయఁజాల వర ♦ తత్త్వవిచారము జేయఁజాల, నే
జపములు చేయఁజాల నిల ♦ సద్గతి నిన్ను మనంబులోఁ గలన్
నిపుణత నిల్పఁజాల కరు ♦ ణించెదవంచును జిత్తమందు నే
నెపుడును నీదుపాదము ల ♦ హీనగతిం భజియింతు రాఘవా॥ 25

చ॥ కలిమికి నేడ్వ, భోగముల ♦ కై వెతఁజెందను, బంధితుండఁగాఁ
గలుఁగ జయంబుఁ గోరను సు ♦ ఖంబులకై వలవంతఁజెంద, వి
ద్యలకయి చింతనొందఁ బర ♦ తత్త్వవిచారణ సేయుబుద్ధి కా
వలయునటంచుఁ జింతిలెద ♦ స్వాంతమునందున నెప్డు రాఘవా॥ 26

ఉ॥ చూచి సుదంబుఁ జెందుటకుఁ ♦ జొక్కముగాఁగను నేముదాన, సిం
హాచల మంగళాచల శు ♦ భాచలసీమలఁ జేరఁజాల, భ
ద్రాచల మేగఁజాలను మ ♦ దాత్మ నతించెద నెల్లయాత్మలం
గాచుచునుంటివంచుఁ దరు ♦ గం బనిలేదని యెంచి రాఘవా॥ 27

మ॥ మునుగంజాల నదీనదంబుల జగ ♦ న్మూర్తి స్వరూపా మదిన్
కినుకం జెందకు మూఢభక్తునెడ, నిన్ ♦ గీర్తించు నీదీనునిం
గనుమా కిన్నరకుమారుఁబోలెఁ క్షితి నన్ ♦ గాపాడి రక్షింపుమా
ధనమున్ గోర మఱేదిగోరఁ దలఁతున్ ♦ త్వత్పాదముల్ రాఘవా॥ 28

మ॥ పలుమారున్ నినుబిల్వ నుల్లమున కో ♦ పంబొల్లకే చల్లఁగ
న్బలుకాడం దలపూనుమయ్య యమృత ♦ ప్రాయంబులౌ వాక్కులం
జిలుకల్ పల్కులవోలె జిత్రమగుచున్ ♦ శ్రీరామ నీనామముం
దలఁపం బుల్కలుపుట్టు మేన, నినునే ♦ ధ్యానింతునో రాఘవా॥ 29

ఉ॥ ఎందఱు పుట్టలేదిల మ ♦ రెందరు గిట్టఁగలేదు భూస్థలిన్
సందులడాఁగియుండిన ను ♦ సౌధశిఖాగ్రములెక్కి డాఁగినం
దుందిలభీకరార్భటిని ♦ దుర్రింపును మృత్యువు యేరినైన మా
యుందెలియంగ జాలరు ♦ మహామహులైననుగూడ రాఘవా॥ 30

ఉ॥ చల్లని పిల్లతెమ్మెరల ♦ చందురువెన్నెల వన్నెమీఱఁగా
నల్లన పిన్నతమ్ములక ♦ పారసుబోధలఁసల్పు రామ నీ
వొల్లక రాజ్యసంపదల ♦ నోర్చుట కానల నష్టకష్టముల్
తుళ్లడఁగింపఁగాదె యల ♦ దుష్టుని రావణుఁ వీర రాఘవా॥ 31

ఉ॥ తల్లియుఁ దండ్రియున్ గురుఁడు ♦ దైవము సర్వము నీవెయంచు నా
యుల్లమునందు నెల్లపుడు ♦ నూరక యువ్విళులూరెదో జగ
త్సల్లలితాత్మ భక్తుని హి ♦ తంపు కృతార్థునిగా కృపారసం
బెల్లనుఁజల్లి చల్లఁగను ♦ నెట్టులు జూతువో నన్ను రాఘవా॥ 32

మ॥ మును నీమంత్రమహాత్వతత్వమున నే ♦ మోక్షంబు ప్రాప్తించి రా
మునులున్ దేవగణంబులున్ మఱియు నీ ♦ ముఖ్యంపు సద్భక్తులున్
• నినుజేరంగనినారు పుణ్యా మహాహా ♦ నీమంత్రరాజంబు నే
ననయంబున్ బఠియింతు మోక్షమిడు మో ♦ యానంద శ్రీరాఘవా॥ 33

ఉ॥ ఎట్టి పురాకృతంబొగద ♦ యీవు కబీరుని భక్తిమెచ్చి చే
పట్టుచు మోక్షమిచ్చిన యు ♦ పాయమెఱుంగఁగఁగోరి దివ్యమా
నట్టి సుమంత్రరాజము కృ ♦ తార్థునిజేయఁగఁజాలు నెద్దియో
గట్టిగ తెల్పి భక్తసము ♦ ఖంబున జేర్పుము నన్ను రాఘవా॥ 34

మ॥ అవతారంబుల బెక్కుఁ దాల్చితివి నీ ♦ వాద్యంత శూన్యుండవై
భువనాధారుఁడు నిర్గుణుండునగు ని ♦ న్యూహింప నాశక్యమే
యువలోకింపు భయార్తరక్షకుఁడ వం ♦ చానందముంజెంది నిన్
స్తవముం జేయుదు స్వామి నీవనియె నా ♦ స్వాంతంబునన్ రాఘవా॥ 35

ఉ॥ ఏనవివేకినిఁ దప్పులన ♦ హీనత సల్పితినేని దైవమా
దీనుఁడఁ వానినెన్నకుము ♦ దీనజనావన భక్తపోషకా
మానని భక్తితత్పరత ♦ మానసమందున నిన్ను నిల్పు నీ
వానిని నేనుగాన నను ♦ భక్తునిగా నొనరింపు రాఘవా॥ 36

చ॥ దశరథరాజసూనుఁ డతి ♦ ధైర్య పరాక్రమ మూర్తియంచు
నీవశులయి చాలమంది ♦ మునివర్యులు నిన్ను నుతింపలేదె స
ద్యశమునుగాంచి తీవటు ల ♦ నంతముగా రఘువంశచంద్ర నా
వశమగునా నుతింప నిను ♦ పాపవినాశన వీర రాఘవా॥ 37

ఉ॥ నీకృపలేనిచో సలుప నేర్చునె ♦ మానవుఁ డెట్టికార్యముం
బ్రాకట భక్తితత్పరత, ♦ బ్రాభవశాలికి మూలమార్గమౌ
నీకరుణా కటాక్షమున ♦ నేనొనగూర్తు నదెట్టి కార్యమేఁ
సాకుము గన్నదండ్రి మన ♦ సార భజింతునునిన్ను రాఘవా॥ 38

ఉ॥ క్షీరము నీరముంగలియ ♦ క్షీరము వేఱుగ జేసి క్రోలగా
నేరువగల్గె హంసయున ♦ నీదయఁ గాంచుటజేసియోకదా
సారవిహీనమెయ్యదియొ ♦ సారవికాసమదేమొ కాంచు బ
ల్నేరుపు నాకొసంగుమని ని ♦ న్బ్రతిమాలెదనోయి రాఘవా॥ 39

చ॥ సతతము రామనామ మృదు ♦ సంస్మరణంబుననే గదా, కబీ
రతిసుఖుఁడై తరించె మరి ♦ రంజిలు తారకనామ మంత్రమే
గతియనియెంచి గోపన వి ♦ కాసమునొందెను నీదు దాసుఁడై
సతతము రామ రామయని ♦ శాంతిని గాంచెను పుట్టుబుట్టు, నే
నితరులగొల్వనోయి భజి ♦ యించెద నిన్నె దయాబ్ధిరాఘవా॥ 40

ఉ॥ అంతములేక యీపుడమి ♦ యందు నదేవనిగా జనించుచున్
వంతలగుందిచీకున న ♦ పారవిచార మహాంబురాశి న
శ్రాంతము మున్గియుండుటను ♦ శాంతివిహీనుఁడ పాపకర్ముఁడన్
సంతత భక్తితో గొలువ జాలిన ♦ ధన్యుఁడనౌదు రాఘవా॥ 41

చ॥ భరతుడు నీదుపాదుకలు ♦ భక్తిమెయిన్ శిరమందుదాల్చి, తా
నిరతము రామరాజ్యమని ♦ నిర్మలభక్తిని నిర్వహించుచున్
కరముల మ్రొక్కుచుండి కల ♦ కాలము భక్తిని వెల్లడించుటన్
స్థిరమగు కీర్తిఁగాంచెఁగద ♦ శ్రీరఘువంశనృపాల రాఘవా॥ 42

ఉ॥ కన్నులఁగట్టినట్లు నిను ♦ గాంచెడి భాగ్యమిఁకెన్నఁడబ్బు నీ
కన్నను వేఱుదైవమిఁక ♦ గానటంచును నమ్మియున్న నీ
కన్నకుమారు నీపగిదిఁ ♦ గానకయుండుట ధర్మమౌనె యా
పన్నశరణ్య సద్గుణవి ♦ భాసిత దీనశరణ్య రాఘవా॥ 43

ఉ॥ పిన్నతనంబునుండి కడు ♦ ప్రీతిని పూజలు సల్పితయ్య యే
పున్నెమెఱుంగనయ్య నిను ♦ పూజ్యుడవంచుఁ దలంచితయ్య నే
యన్నెమెఱుంగనయ్య యిఁక ♦ నేగతిఁజూపెదవయ్య తండ్రి, యా
పన్నుఁడ దీనుఁడన్ ఖలుడఁ ♦ బాపినిఁ దోషిని నేను రాఘవా॥ 44

ఉ॥ అందెలు గజ్జెలుం బదము ♦ లందునఁ గల్లునమ్రోఁగ నత్తరిన్
బందుగు లెల్లరుంగని సె ♦ బాసని పొంగ ననుంగుబిడ్డ, మో
నందన ; రార రామయని ♦ నల్వగఁ బిల్వఁగ నౌర ! యాదశ
స్యందను భాగ్యమేమనుచు ♦ నాడగవచ్చునుజూడ రాఘవా॥ 45

శా॥ ప్రేమన్ యాగముగావ రమ్మనుచుఁ దా ♦ బిల్వన్ ధనుష్పాణివై
సౌమిత్రిన్ వెనువెంటబెట్టుకొని స్వే ♦ చ్ఛంబోయి బల్ రాక్షస
స్తోమంబున్ వెసఁగూల్చి తండ్రిపనుపుం ♦ జొక్కంబుగాఁదీర్చి వి
శ్వామిత్రుం బరితృప్తుఁజేసిన నిను ♦ న్వర్ణింతునో రాఘవా॥ 46

మ॥ కొమరుల్ లేరని కుంది దాశరథి నీ ♦ కుం దల్లియై పిల్లఁడా !
యమరుల్ వచ్చిరి నిన్నుజూడ నిటుర ♦ మ్మంచెమ్మెఁ గౌసల్య, పి
ల్చిముదంబందఁగ నెట్టిసద్వ్రతము లో ♦ లింజేసి పొందె నో
రమణీయామలనీలదేహ వరదా ♦ రామప్రభో రాఘవా॥ 47

మ॥ కుడువంబోయెడు వేళ నిచ్చలును గూ ♦ ర్చుండెందఁగా బోవుచో
నుడువంబోయెడు నప్డు కార్యములయందున్ ♦ మున్నియున్నప్పుడున్
నడువంబోయెడు వేళ దారపుసహితున్ ♦ సత్సంగమందుండినన్
విడువక తావకనామ మంత్రము ♦ న్విశ్వప్రభూ రాఘవా॥ 48

చ॥ ఎఱుఁగక యెన్ని జేసితినొ ♦ గా ధరణీతలమందు ఘోరమౌ
దురితపుఁ గార్యజాలములు ♦ దుష్టమతిన్ గడు నెన్ని పాపముల్
దొరకొని చేసితో యెఱుఁగ ♦ దుచ్ఛుఁడటంచుఁ దలంపబోక యే
తెఱఁగున బుత్రభావమునఁ ♦ దేల్చెదవో నను నీవు రాఘవా॥ 49

ఉ॥ డంబముకల్గి నిల్గులుచు ♦ టొక్కలలందుఁ జేరనల స
ద్వ్యంబగు భక్తిచేత నన ♦ యంబును గొల్చెడి శ్రీమమూర్తి నే
య్యంబున నన్ను బ్రోవవె ♦ మహాత్మక సూరివిశద్దృష్టి వి
శ్వంబున నిన్ను బోలెడు ♦ పవిత్రపు వేలుపు లేం రాఘవా॥ 50

మ॥ నినుపూజింపని చేయి మొండికరదా ♦ నిత్యస్తోత్రముల్బాడగా
జనకున్నట్టిపదంబు సొట్టది నినున్ ♦ సందర్శింపమి ప్పారఁ జూ
డని కన్నుల్ద్రిద్దిది నీ చరిత్రములు వే ♦ డ్కన్ విరాజిల్లగా నాలకిం
పని కర్ణంబు గనుంగొనం జెవిటి ♦ పాడయ్యోటున్ రాఘవా॥ 51

ఉ॥ చక్కెరకన్న ద్రాక్షపుర ♦ సాయనపర్యముకన్న పాయసం
బక్కజమైన చక్కనగు ♦ నన్నముకన్న మధుద్రవంపు పెం
జెక్కులకన్న నీదయిన ♦ శ్రీకరనామరసంబు ధారుణిన్
మిక్కిలి రుచ్యమైనదని ♦ మెక్కెద మక్కువతోడ రాఘవా॥ 52

చ॥ పిలిచినయంతఁ జేరువయి ♦ భీతిఁదొలంచి తరింపజేయగాఁ
దలచెదు నీదుభక్తులకు ♦ దైవమువన్నను నీవెకావె నా
తలపున నెల్లకాలము ము ♦ దంబున నిల్చి ముముక్షుమార్గముల్
గలిగెడునట్లుచేసి, నను ♦ గావుము ధన్యుఁడనౌదు రాఘవా॥ 53

॥ ఆపదకల్గినప్పుడు భ ♦ యంపడి ప్రోవుము నన్నటంచు సం
తాపిదులౌచు వేడెదరు ♦ దాసులువారలుగారు, సౌఖ్యసం
దీపితవృత్తినున్నయెడ ♦ దేవుఁడవీవని కొల్చునట్టి వా
రే పరికింప భక్తులు హ ♦ రీ జగమందు నరేంద్ర రాఘవా॥ 54

॥ బీజమునందుగూఢముగ ♦ వేళ్లును మ్రానును కొమ్మలన్ మహా
వ్యాజదళంబులున్ సుమ ఫ ♦ లాదులుఁ జక్కఁగనొప్పునట్టి పెన్
భూజము నేమహాత్ముఁడు ప్ర ♦ భూతముగా నొనరించునట్టి ను
త్తేజముగల్గు దేవుఁడవు ♦ దేవ నిను న్నుతియింతు రాఘవా॥ 55

॥ అనువుగ శుక్లశోణిత స ♦ మాగమసంగతిఁ బిండమందు సం
దనువును, నంగముల్, వపయు ♦ నాడులు, గోళ్లును కేశముల్ ముదం
బున గలుగంగఁజేయుచును ♦ బుద్ధియు వృద్ధియు గూర్చి మానుషం
బనువడ సేయునెవ్వఁడు ♦ కృపాత్తత నాతఁడవీవె రాఘవా॥ 56

॥ మేడలు మానవప్రతతి ♦ మేకొని వాసముచేయనిచ్చి, పె
న్గూడులు పక్షికోటికి గ ♦ నుంగొననిచ్చి, మహీజసంతతికిం
దోడుగ నేలయిచ్చి పరి ♦ తోషమునం భవదీయ లీలలన్
వేడుకమాకుఁ జూపెదవు ♦ విశ్వమునందున నీవు రాఘవా॥ 57

॥ నీనామంబు మహౌషధంబు మఱియున్ ♦ నీ నామమంత్రంబు వి
ద్యానంద ప్రమదంబు మానవులకయ్యా ♦ రే మరింకేదియుం
గానంరాదు వృథాప్రగల్భముల వా ♦ క్యశ్రేణి హెచ్చించి హా!
నేనేప్రాజ్ఞుఁడనంచు మూఢుఁడు నినున్ ♦ నిందించునో రాఘవా॥ 58

॥ ఎవనిచరిత్ర లోకముల ♦ కెల్లను జ్ఞానముగల్గఁజేయునో
[illegible] లాసపంపద ల ♦ వెల్లను ధన్యత నందఁజేయునో
యెవని మహాప్రభావ ముద ♦ యింపఁగఁజేయు మహోన్నతత్వ మా
ప్రవిమల దేవదేవు నిను ♦ బ్రస్తుతిజేసెద నెప్డు రాఘవా॥ 59

శా॥ వేలున్ లక్షలు నీ కలంకృతులుగా ♦ వెచ్చించె నా రామదా
సోలిన్ దానను కొద్దియేనియును న ♦ య్యో చేయఁడీ రామదా
సేలాయందువొ యేమొ పద్యసమితిన్ ♦ హేలాగతిన్ శబ్దహృ
ద్యాలంకారము లెన్నియేనియును జే ♦ యంజాలెనో రాఘవా॥ 60

చ॥ చెరఁబడి రామదాసతఁడు ♦ శ్రీపతిగాంచినవాఁడటంచు వా
విరినలె రామదాసు నని ♦ వెంగలికార్యము లాచరింపఁగా
దొరకొన బెబ్బులింగనుచుఁ ♦ దోడుగ వాతలు నక్కపెట్టుకో
నరుగుటగాదె యాతనికి ♦ నాతడె సామ్యముజూడ రాఘవా॥ 61

చ॥ పిలిచినయంత వచ్చి కడు ♦ వేడుకతోడను రామదాసుతోఁ
బలికితివంట దేవ! తల ♦ పం గలనైనను నాకు నీవు మం
గళకరరూపముం దగఁ జూ ♦ కాఱముగాగను జూపి మోదముం
గలుగఁగఁజేయరాదె సుము ♦ ఖంబుగ వాకొనరాదె రాఘవా॥ 62

చం॥ ఒకనికిఁ బాలయందు మఱి ♦ యొక్కనికిన్ దధియందుఁ దక్రమం
దొకనికి నిష్టముండుగతి ♦ నుర్విజనంబులు శంభు వాయుపు
త్రికుని, మహమ్మదున్ ఘనుని ♦ క్రైస్తవదేవుని గొల్తు రేను నీ
వొకఁడవె యెల్లవేల్పులను ♦ నూహ నుతించెద భక్తి రాఘవా॥ 63

ఉ॥ జన్మములెన్ని జేసినను ♦ శాస్త్రములెన్ని పఠించియున్న నిం
కెన్ని సుధర్మకావ్యము ల ♦ హీనగతిన్ రచియించియున్ననున్
నిన్ను భజింపకుండిన గ ♦ ణింప నొకండునులేదు సర్వసం
పన్నత మోక్షమీయగ క్ష ♦ మం దగుదీవు తలంప రాఘవా॥ 64

ఉ॥ హవ్యము దేవతాప్రతతికంతకు ♦ మోదమునిచ్చుఁ జూడఁగాఁ
గవ్యము సత్పితృప్రసుర ♦ కాండము నంతయు దృప్తిజేసెడున్
ద్రవ్యము మానవాళికి సు ♦ ఖంబునొసంగును తద్విధంబుగా
శ్రావ్యముఁగొల్పు భక్తులకు ♦ స్వామి భవత్స్మరణంబు రాఘవా॥ 65

ఉ॥ అన్నములేక కొంతతడ ♦ వాఁగవచ్చును, నీరులేమినిం
గొన్నిదినంబులుండనగుఁ ♦ గోరికమీఱఁగ నీదునామముం
గ్రన్నన సంస్మరింప కొక ♦ నాడును భక్తుఁడు నిల్వఁజాలఁడా
పన్నశరణ్య యెంతటి ప్ర ♦ భావము దాననెసంగు రాఘవా॥ 66

ఉ॥ సుందరమందిరంబులు వ ♦ సుంధరఁ బెక్కులు కల్గనేమి సం
క్రందన వైభవంబు త్రిజ ♦ గంబులఁగల్గిననేమి విద్యలం
బొందుగ నెందుఁ బెద్దయగు ♦ వోలఁగనుండిననేమి నీ సుధా
స్యంద సునామ సంస్మరణ ♦ నాదటబొందకయున్న రాఘవా॥ 67

మ॥ హనుమద్భక్తుని ప్రార్థనంబులను నె ♦ య్యంబొప్పఁగా వించు నా
వినుతుల్ మూలకుఁ ద్రోయబోకుమల యు ♦ ర్వీజా ప్రసంగంబునం
గనుమోద్పుంగొని నాదుప్రార్థనముల ♦ గర్ణంబులం బెట్టకుం
డిన దేవుండవుగాక నన్మనుపు ♦ మంటి జ్ఞానకీ రాఘవా॥ 68

ఉ॥ పాద్యము, నాసనంబు సుమ ♦ వర్గము, నాచమనంబు, మేటి నై
వేద్యము, వీడియంబు సర ♦ విన్దర ధూపము దీపముల్ మహా
హృద్యపు వస్త్రయుగ్మమును ♦ నిచ్చి నయంబునఁ బవ్వళించు చో
బాద్యములుం బయస్సులు ద ♦ గన్ సమకూర్చెద నీకు రాఘవా॥ 69

ఉ॥ మానుగ దేహరక్షణ స ♦ మంచిత శక్తినిసేయఁదే తను
త్రాణము మస్తకంబును ది ♦ రంబుగఁ గావఁగనుండదే శిర
స్త్రాణము; తద్విధంబునను ♦ బ్రాణముల న్నిలుపంగ భక్త సం
త్రాణుఁడవీవె లోకమున ♦ దాశరథీ జగదీశ రాఘవా॥ 70

శా॥ జున్నుల్ భక్షణసేయు మక్షికము నం ♦ జుంగోరునే మంచిపం
డ్లన్నిత్యంబు భుజించు చిల్క కుణపా ♦ న్నంబుందినంబోవునే
వెన్నల్ మెక్కెడు మానవుండు తినునే ♦ పిష్టంబు, నిష్టారుతిన్
నిన్నుంగొల్చెడు భక్తుఁ డన్యసురలన్ ♦ సేవించునే రాఘవా॥ 71

ఉ॥ పిల్లల తప్పుమాటలకుఁ ♦ శర్మనిచెందునుగాని తండ్రి, తా
నొల్లనివాఁడటంచుఁ దన ♦ యుం బడఁద్రోయునె, యంకమందునన్
మెల్లనఁజేర్చి లాలనము ♦ మేదురభంగిఁ గొనర్చు, నీవు న
ట్లుల్లములోన, నన్నును మ ♦ హోజ్జ్వలరీతిఁ దలంపు రాఘవా॥ 72

ఉ॥ ఊహలులేని పద్యమును ♦ నూటసవింపని యూరుగాయయున్
మోహములేని సంగమము ♦ ముద్దులుసూపని ముద్దుబిడ్డయున్
సాహస మింతలేని భట ♦ శౌర్యము బిడ్డని కింపుకేనియున్
దోహదమీని స్తన్యముఁ గ ♦ నుంగవలేని శిరంబు నీదుపై
నీహను బెట్టకున్న నరు ♦ వృత్తము వ్యర్థముగాదె రాఘవా॥ 73

చ॥ చమర మృగంబుఁ జంపి తగఁ ♦ జామరముల్ వచియింప నీకు వం
శముఁ గనుగొట్టి చప్పరము ♦ సల్పఁగఁ బోను పశుప్రకాండముం
దమి మడియించి నీకయి ము ♦ దంబున యజ్ఞము సేయఁబోను, వా
దమునకుఁ బోను నీవిలను ♦ దైవము కావనుపట్ల రాఘవా॥ 74

ఉ॥ ఎవ్వనిచే జగంబు సృజి ♦ యింపఁగ నయ్యెనొ వృద్ధిఁబొందఁగా
నెవ్వనిచేత నయ్యె హరి ♦ యింపగ నెవ్వనిచేత నయ్యెనో
య వ్వర దేవదేవుఁడు మ ♦ హాత్ముఁడు రాముఁడ వీవటంచు, నా
మవ్వపు చిత్తమందున న ♦ మస్కృతితో భజియింతు రాఘవా॥ 75

చ॥ గమనము లేకయున్న తుర ♦ గంబును, మానముగాచుకోని దా
రమణియు, సంగరంబునఁ ది ♦ రంబుగ నిల్వనిబంటు, సత్య వా
దమునొనరింపఁజాలని బు ♦ ధప్రవరుండును, నీమహాత్మ్యముల్
క్షమ నెఱుఁగంగలేని నర ♦ కాండము వ్యర్థముసుమ్ము రాఘవా॥ 76

చ॥ స్వజనములేని దేశమును ♦ సాధుజనంబులులేనియూరు నా
త్మజులరయంగఁ గుమ్మరని ♦ మందిరముల్ సతతంబు, జక్కఁగా
నిజమును బల్కనట్టి నర ♦ ణింగొనియున్న రసజ్ఞ నీదు స
ద్భజనములేని కాలమును ♦ వ్యర్థము జూడగ నెందు రాఘవా॥ 77

ఉ॥ ఎందరు కావ్యరాజముల ♦ హీనమతిన్ బొనరించి నీకు, బెం
పొందగ నంకితంబులిడి ♦ పూర్వులు నిప్పటివారు నొప్పగా
నందుల నేనొకండ గల ♦ నంచు బయల్పడుచుంటి భక్తియే
యిందుకు హేతువంచు గని ♦ యింపు కవీంద్రుడగాను రాఘవా॥78

ఉ॥ తీగెలులేని వల్లకియు ♦ దీపములేని గృహంబు కొమ్మలన్
పాగని భూమిజాతమును ♦ చంద్రుడులేని నభంబు చక్కనౌ
రాగములేని స్నేహము ని ♦ రర్థకముల్ నినుగొల్వకున్న వి
ద్యాగరిమంబు వ్యర్థమగు ♦ దాశరథీ సురవంద్య రాఘవా॥ 79

చ॥ నృపతులసేవ దుర్ఘటము ♦ నేరుపుమీరఁ జరింతునన్నఁ ద
త్కృప నెడసేయ నెందరొ స ♦ హింపకె నేరము లెత్తి చెప్పఁగా
నెపుడును గాచియుండెద ర ♦ హీనజగత్ప్రభు నిన్ను గొల్చినన్
దపసులు భక్తులున్ సురలు ♦ న్యాయవిధిన్ వినుతింత్రు రాఘవా॥80

చ॥ పలు కఠినంపు వస్తువుల ♦ భక్షణచేసెడువేళ కుత్తుకం
బలబలఁ బోవునడ్డక స ♦ మస్తము నీరును ద్రాగఁ బోవుచో
నలుసొకఁడడ్డమైన గని ♦ నాశముఁ జుట్టి తెమల్పనీదు, తు
చ్ఛులనటు సేసినం గలియ ♦ జూడరు, సజ్జను గష్టపెట్టినన్
నిలువగనీదు లోకము లె ♦ నిన్నెదిరించినపట్ల రాఘవా॥ 81

చ॥ అపకృతిసేయ లోకమున ♦ నందఱుఁ బెద్దలు, మేలుసేయఁగా
విపుల నొకండు జాలఁడు స ♦ వించెఱుపుంటిని గంటుసేయు గా
ధపుఁదనువల్లిఁ జీల్పఁగఁ గ ♦ డంగును యీగ, మహోపకారమే
నపకృతియే నొనర్పఁ దగి ♦ నట్టిడవీవ తలంప రాఘవా॥ 82

మ॥ అదిగో బెబ్బులి యున్నదోఁక యిదిగో ♦ యంచున్ వంచింత్రిద్ది యొ
ప్పిద మోకాదో మదిం దలంపరు కదా ♦ విశ్వంబునన్ మానవుల్,

కుదురా భక్తుఁడితం డటన్న నితఁడే ♦ గోవిందుఁడం డ్రందఱం
దుదిశాసింపఁగ నీవెయుండ దటికి ♦ నింకం బెద్ద శ్రీరాఘవా॥ 83

శా॥ నే సేవించెదు వానినెన్నఁడయినన్ ♦ నిందించి లోకంబునన్
వాసింగాంతునె, గొప్పవాఁడనుచుఁ జె ♦ ప్పంబోకనీపైన నే
దోసంబాడిన నద్దియంతయును జెం ♦ దున్ నన్ను, నిక్కంబు నీ
దాసుండం, బరులన్ భజింపగనుదే ♦ దైవాలనో రాఘవా॥ 84

చ॥ నరపతి చిత్తమెక్కఁగ ఘ ♦ నంబుగ సేవనొనర్ప, వానినిన్
మరణముఁ జెందుదాక గరి ♦ మంబుగ నన్న మొసంగిప్రోచు, ని
న్నిరతము భక్తితోడ గమ ♦ నించి భజించిన జీవనంబులం
బరగెడినప్పుడుం బిదప ♦ బాగుగఁ బ్రోతువుగాదె రాఘవా॥ 85

మ॥ అఘముల్ పెక్కులుజేసి యొక్కపరి రామా ♦ యన్న సర్వాఘముల్
లఘుతం బోవునటండ్రు, నే శతక లీ ♦ లన్ నూఱుపర్యాయముల్
రఘురామా నిను రాఘవా యనుచుఁ జే ♦ రంగ్లిలిం బుణ్యమెం
త ఘనత్వంబుగనిచ్చి ప్రోచెదవొ మో ♦ దంబొప్పఁగా రాఘవా॥ 86

చ॥ నిను నుతియించుపట్టును మ ♦ నీషినిగాక నప్రలాప వ
ర్తనమున నేమిపల్కినను ♦ దప్పుఁగ గైకొనబోక భక్తిలో
మునిఁగిన వాఁడటంచుఁ దల ♦ పోసి ననుం గృపఁ జూడకున్నఁ బా
వనుఁడను గాను నీకుఁ దగు ♦ భక్తుఁడఁగాను తలంప రాఘవా॥ 87

ఉ॥ చిత్తమునిందు నీపయినిఁ జేర్చిన పద్య ♦ శతంబు, నీప్రజో
త్పత్తి సమంబునందున ము ♦ దంబునఁ బూర్తిజేసినాఁడ, శే
కెత్తఁగ నీదుభక్తులను నె ♦ మ్మెనుజేరిచి నన్నుబ్రోవఁగా
నిత్తరి వేడుచుంటిని మ ♦ హీతలమందున నిన్ను రాఘవా॥ 88

చ॥ వరమగు దుగ్గిరాల కుల ♦ వార్ధి జనించిన రామదాసు, నాఁ
బరగెడి పేరివాఁడ సుత ♦ వత్సలుఁడైన ప్రసాదరావు మం

సిరియును లక్ష్మిదేవియును ♦ దీరుగఁగన్న ద్వాలయుల్రా,
నిరతము నీపదాబ్జముల ♦ నే మదిఁగొల్చెడివాఁడ రాఘవా॥ 89

ఉ॥ మంగళ మచ్యుతాంశభవ ♦ మంగళ మద్భుతదివ్య విగ్రహా,
మంగళ మంచితోరు శర ♦ మంగళ మార్యజనావనప్రభా,
మంగళము ల్లసచ్చరిత ♦ మంగళమో ధరణీంద్ర భూషణా
మంగళమీశ మంగళము ♦ మంగళమొంతయు నీకు రాఘవా॥ 90

రాఘవ శతకము

సంపూర్ణము.

శ్రీ రాఘవశతకము

SL No. 457

13418